నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, శనివారం 8 ఫిబ్రవరి 2025 | YADADRI BHUVANAGIRI

పిల్లి పోరు

- మాదంటే.. మాదంటూ రెండు కుటుంబాల వాదన
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పిల్లి వెంట్రుకలు

నీలగిరి, ఫిబ్రవరి 7 : నల్లగొండ జిల్లాలో పిల్లి మిస్సింగ్ కేసు ఫోరెన్సిక్ ల్యాబ్ వరకూ వెళ్లింది. నల్లగొండ పట్టణంలోని రెహమత్‌నగర్‌కు చెందిన పుష్పలత నెల రోజుల వయస్సు గల పిల్లి పిల్లను తెచ్చుకుని పెంచుకుంటున్నది. దానికి పప్పి అని పేరు పెట్టుకొని మూడేండ్లు సాదింది. గతేడాది జూన్‌లో తన పిల్లి కనపడడం లేదని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో పుష్పలత కేసు పెట్టింది. సీన్ కట్ చేస్తే.. రెండ్రోజుల కిందట ఓ పిల్లి ఆమె ఇంటికి వచ్చింది. అదే వీధిలో ఉండే అశ్రఫ్ తన పిల్లిని అపహరించి, గుర్తుపట్టకుండా రంగు వేశాడని పుష్పలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, ఆ పిల్లి తమదేనని అశ్రఫ్ కుటుంబం చెప్తున్నది. ఓ వ్యక్తి దగ్గర రూ.3,500కి కొనుగోలు చేశామని పేర్కొంటున్నారు. ఈ గొడవ ఎంతకీ తెగకపోవడంతో ఎస్పీ వరకూ వెళ్లింది. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీసులు పిల్లి వెంట్రుకలను సేకరించిన పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తరువాత పిల్లి ఎవరిదనేది తేల్చనున్నారు. ప్రస్తుతం పిల్లి అశ్రఫ్ వద్దే ఉంది.

బహుజనాగ్రహం

కుల గణన తప్పులపై బీసీల ఆగ్రహం

- ఏటికేడు పెరిగే జనాభా ఇప్పుడెలా తగ్గిందని నిలదీత
- మోసం చేసేందుకే జనాభా తగ్గించి చూపారని మండిపాటు
- రిజర్వేషన్లలో ద్రోహం చేస్తే గుణపాఠం తప్పదని హెచ్చరికలు
- మెలిక పెడితే స్థానిక ఎన్నికల్లో మడత పెడతామంటున్న బీసీ సంఘాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రగులుతున్న బహుజనులు

నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి7(నమస్తే తెలంగాణ) : కుల గణన పేరుతో వెల్లడించిన వివరాలతో కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతున్నదని బహుజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఏటికేడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా బీసీల జనాభా సైతం పెరుగాల్సి ఉండగా ప్రభుత్వ లెక్కల్లో తగ్గడంపై మండిపడుతున్నారు. జనాభాను తగ్గించి చూపడం అంటే బహుజనులను మోసం చేయడమే కాంగ్రెస్ ఏజెండా అంటూ భగ్గుమంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకునే దాకా హామీ పత్రాలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మోసాలకు తెరతీయడం తగదని హితువు పలుకుతున్నారు. అధికారం చేపట్టగానే రాజ్యాంగబద్ధంగా బీసీ రిజర్వేషన్లు తెస్తామని, వాటి ప్రకారం 42 శాతం కోటా అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు మడమ తిప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏరు దాటాక ఓడ మల్లయ్య దాటాక బోడి మల్లయ్య చందంగా కాంగ్రెస్ నిర్వాకం ఉందని బీసీ సంఘాల నేతలు మండిపడుతున్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు రిజర్వేషన్ల అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నదని, ఈ కుట్రను సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని, తమ పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం 42 శాతం సీట్లు బీసీలకు ఇస్తామని, మిగతా పార్టీలు కూడా ఇవ్వాలని ఆయన కోరడం పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎంత మోసకారి పార్టీనో ఈ ఒక్క విషయంలోనే తేటతేల్లం అవుతున్నదని చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం హడావుడిగా కులగణన చేపట్టిందని, సర్వేను అసంపూర్తిగా చేసిందని ఆరోపిస్తున్నారు. కేవలం బీసీలకు ద్రోహం చేసేందుకే తమ జనాభాను తగ్గించి చూపారని, ఓసీలకు మేలు చేసేందుకు వారి జనాభా పెరిగినట్లు చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం ఉన్న బీసీలు పదేండ్లల్లో పెరుగాలి గానీ, తగ్గడం అంటే కుట్ర జరిగిందనే అర్థం చేసుకోవాలని పేర్కొటున్నారు. పదేండ్ల కింద 51 శాతం ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా తగ్గుతారని నిలదీస్తున్నారు. బీసీ కుల గణన నివేదిక తమ ఉనికికి ప్రమాదకరంగా మారిందని, వెంటనే దీన్ని రద్దు చేసి రీ సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం అన్ని కులాలకు ఆమోదయోగ్యంగా ఉండాలంటున్నారు. ద్రోహం తలపెట్టిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ఉమ్మడి జిల్లా బహుజనులు శపథం చేస్తున్నారు.

కాంగ్రెస్ పతనం ఈ సర్వేతోనే ప్రారంభం

కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఈ కులగణన సర్వేతోనే ప్రారంభమైంది. కులగణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఏదో మంచి పని చేస్తుందని అనుకున్నాం. కానీ ఇంత మోసం చేస్తదని అనుకోలేదు. ఇది ముమ్మాటికీ బీసీ వ్యతిరేక ప్రభుత్వమే. పదేండ్లలో బీసీల సంఖ్య ఎక్కువ కావాలి కాని తగ్గడం ఏంటి?. ఇది వట్టి బోగస్ సర్వే. రిజర్వేషన్ల శాతం పెంపు బీసీల హక్కు.. కానీ ఆ హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది. కాంగ్రెస్ పతనం ఈ సర్వేతోనే ప్రారంభం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం.

- జెర్రిపోతుల రాములుగౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్, మాడ్గులపల్లి

బీసీలను ఎదుగనివ్వరా?

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసేలా పాలన సాగిస్తున్నది. బీసీలపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నది. కులగణన లెక్కలు చూస్తుంటే బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని అర్థమవుతున్నది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్తారు.

-బండి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, అడవిదేవులపల్లి

రేవంత్ రెడ్డి బీసీల వ్యతిరేకి

కుల గణన సర్వే సమగ్రంగా జరుగలేదని గణాకాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కచ్చితంగా బీసీల వ్యతిరేకి. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ఆయన తెలంగాణలోని బీసీలందరినీ మరొక సారి మోసం చేశాడు. కుల గణన పేరుతో బీసీల జనాభాను లెక్కిస్తానని చెప్పి లెక్కలు తప్పుగా చూరారు. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చెబుతున్న మాటలు అన్నీ అబద్ధాలే అని దీన్ని బట్టి తెలుస్తున్నది.

-మట్టపల్లి సైదులు యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మిర్యాలగూడ

బీసీల వాటా తేల్చాల్సిందే..

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ కుల గణన చేస్తుండటంతో మా వాటా మాకు దక్కుతుందని సంతోషించాం. కానీ ప్రభుత్వం ప్రకటించిన సర్వే వివరాలతో అంతా బూటకమేనని అర్థమవుతున్నది. బీసీలను విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అణదొక్కాలనే కుట్రతో చేసిన సర్వే అని చెప్పొచ్చు. బీసీలను ఎక్కువగా ఉన్నారని లెక్క తేలిస్తే రాజకీయంగా అగ్రకుల నాయకుల పీటాలు కదులుతాయని వారి భయం. బీసీల వాటా తేల్చకుంటే రాబోయే స్థానిక ఎన్నికలను అడ్డుకుంటాం.

- బంటు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు

కుల గణన నివేదిక తప్పుల తడక

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదిక తప్పుల తడకగా ఉంది. సర్వే వంద శాతం పూర్తి కాకుండా పూర్తయినట్లు చెప్పడం విడ్డూరం అనిపిస్తున్నది. ప్రతి ఏడూ జనాభా పెరుగుతుంది కాని తగ్గుతుందా? గతంలో 5 శాతం ఉన్న ఓసీలను 15శాతం పెరిగినట్లు చూపించారు. అదే క్రమంలో బీసీ జనాభా ఎందుకు పెరుగదు. బీసీలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర చేస్తున్నరు. ప్రస్తుత సర్వే ఫలితాలను పూర్తిగా వెల్లడించాలి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి. విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా 52శాతం రిజర్వేషన్లు కల్పించాలి. లేదంటే బీసీలంతా ఏకమై ఉద్యమిస్తరు.

- కొండే కోటేశ్వర్, బీసీ మహిళా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, చౌటుప్పల్

బీసీలను అణగదొక్కే కుట్ర

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే బీసీలను అణగదొక్కే విధంగా ఉంది. కుల గణన సర్వేలో బీసీల జనాభా ఏవిధంగా తగ్గిందో ప్రజలకు తెలుపాలి. ఈ సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కుల గణన నివేదికను ఒప్పుకోము. వెంటనే ప్రభుత్వం మరోసారి పారదర్శకంగా బీసీల కులగణను చేసి చట్టబద్ధత కల్పించాలి. బీసీ రిజర్వేషన్లు 50శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

-బద్దుల ఉమారమేశ్, మాజీ వైస్ ఎంపీపీ, రామన్నపేట

అగ్రకులాల జనాభాను పెంచి చూపించే కుట్ర

అగ్ర కులాల జనాభా లెక్కను ఎక్కువ చేసి, బీసీలను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించింది. బీసీ సబ్ కమిటీకి మంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ నేతృత్వం వహించాల్సి ఉండగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వం వహించడం బీసీల అణచివేతలో భాగంగా పరిగణిస్తున్నాం. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన పేరుతో బీసీలను మోసగించారు. బీసీలు కులగణన సర్వేను ఆమోదించడం లేదు. కుల గణనపై ప్రభుత్వం పునః సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. బిహార్ తరహాలో రెండో సారి పారదర్శకంగా కులగణన చేయాలి. బీసీలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు.

-రాపోలు పరమేశ్, నల్లగొండ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, నిడమనూరు

కుల గణన సర్వే బోగస్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వే రిపోర్ట్ అంతా బోగస్. పదేండ్లలో 21 లక్షల మంది బీసీలు చనిపోయారట. ఒక్క బీసీ పుట్ట లేదట. లక్షా డెబ్బై ఐదువేల మంది ఎస్సీలు చనిపోయారంట. ఒక్క ఎస్సీ పుట్టలేదంట. కానీ 16 లక్షల మంది ఓసీలు పుట్టారంట. ఒక్క ఓసీ చనిపోలేదంట. సర్వే పేరుతో బీసీలను ప్రభుత్వం మోసం చేస్తున్నది. బీసీలకు అన్యాయం చేస్తే వెయ్యి గొంతుకలై గర్జిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిజాయితీగా రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక రిజర్వేషన్లు ప్రకటించాలి.

-శెట్టి సురేశ్‌నాయుడు, కూచిపూడి మాజీ సర్పంచ్, కోదాడ రూరల్

బీసీల సంఖ్యను తగ్గించడం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన కుల గణన సర్వేలో బీసీలను తగ్గించి చూపించడం సరి కాదు. సర్వేపై పూర్తి స్థాయి సమీక్ష జరిపి బీసీలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. బీసీలను రాజకీయంగా సముచిత ప్రాధాన్యం దక్కాల్సిన అవసరం ఉంది. తాజా సర్వేలో ఈ మేరకు చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు.

-పచ్చిపాల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకుడు, చందంపేట

నల్లగొండ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అల్లుబెల్లి నర్సిరెడ్డి

టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్లుబెల్లి నామినేషన్

రామగిరి, ఫిబ్రవరి 7: నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయనకు మద్దతుగా మూడు ఉమ్మడి జిల్లాల నుంచి ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్ నుంచి డీఈఓ కార్యాలయం దగ్గరి అంబేద్కర్ విగ్రహం సెంటర్ మీదుగా కలెక్టరేట్‌కు ర్యాలీగా చేరుకున్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, టీపీటీఎఫ్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, దుర్గభావాని, పాలకుర్తి కృష్ణమూర్తితో కలిసి నర్సిరెడ్డి నామినేషన్ పత్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠికి అందజేశారు. అనంతరం మిర్యాలగూడ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ పరిరక్షణ కోసం, పేద పిల్లలకు సమానమైన, నాణ్యమైన విద్య అందడానికి శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలమకమన్నారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం ఆరేళ్లుగా శాసన మండలిలో ఎంతో నేను పోరాటం చేశానన్నారు. సీపీఎస్ విధానం రద్దు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్లు, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడతానని తెలిపారు. ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటుతోనే తనను గెలిపించాలని కోరారు. తెలంగాణ గురుకుల ఉపాధ్యాయ సంఘాల చైర్మన్ మామిడి నారాయణ, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.తిరుపతి, నల్లగొండ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్కా శ్రీనివాసాచారి, పెరుమాళ్ల వెంకటేశం, నలపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు జంగయ్య పాల్గొన్నారు.

ఐదో రోజు 13 మంది నామినేషన్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ శాసనమండలి నియోజవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా ఐదో రోజు శుక్రవారం 13 మంది అభ్యర్థులు కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠికి నామినేషన్లు అందజేశారు. ఐదు రోజుల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు 23 సెట్లు దాఖలు చేశారు. శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్‌తోపాటు ఉమ్మడి ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన స్వతంత్ర అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ వేశారు. బీజేపీ బలపర్చిన పులి సరోత్తమ్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా మాజీ డీఈఓ ఏలే చంద్రమోహన్, పింగిళి శ్రీపాల్ రెడ్డి, సుందర్‌రాజు, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తంరెడ్డి, పులిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

రాజాపేటలో సీఎంకు లేఖలు రాసి నిరసన తెలుపుతున్న రైతులు

ముఖ్యమంత్రి గారూ.. పంటలకు నీళ్లివ్వండి

రాజాపేట రైతుల లేఖ

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి..

రాజాపేట రైతు జేఏసీ నాయకులు నమస్కరిస్తూ రాయునది ఏమనగా!

మేం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల రైతులం. మాకు సాగు జలాలు లేక కరువుతో అల్లాడుతున్నాం. తలాపున పారుతున్న కాళేశ్వరం జలాలతో గొలుసు కట్టు చెరువులు నింపి పంటలకు నీళ్లు అందించాలని కొద్ది రోజుల నుంచి పోరాటం చేస్తున్నాం. కానీ ఎవరూ స్పందించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాజాపేట మండలానికి సాగు జలాలు అందించాలని రూ.12 కోట్లు మంజూరు చేశారు. కొంత మేరకు పనులు కూడా జరిగాయి. మీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నుంచి ఆరు నెలల్లోనే సాగు నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. అయ్యా.. సీఎం సారూ.. స్పందించి సాగు జలాలు అందించి రైతులను ఆదుకోవాలి'

-ఇట్లు..
రాజాపేట మండల రైతు జేఏసీ

(రాజాపేట మండలానికి చెందిన రైతులు సాగు నీటి కోసం కొద్దిరోజులుగా నిత్యం నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో శుక్రవారం రైతు జేఏసీ ఆధ్వర్యంలో సీఎంకు ఇలా లేఖ రాశారు.

-రాజాపేట, ఫిబ్రవరి 7

ప్రతి సోమవారం డయల్ యువర్ సైబర్ నేస్తం

నీలగిరి, ఫిబ్రవరి 7 : ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సైబర్ క్రైమ్ సమస్యలపై సందేహాలను నివృత్తి చేసుకునేందుకు డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 2గంటల వరకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకోవడానికి 8712658079 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

బుద్ధవనం మహాస్తూపంలో త్రిపీఠిక పఠనోత్సవం చేస్తున్న బౌద్ధ భిక్షువులు

బుద్ధవనంలో త్రిపీఠిక పఠనోత్సవం

నందికొండ, ఫిబ్రవరి 7 : సికింద్రాబాద్‌కు చెందిన మహాబోధి బుద్ధ విహార, అంతర్జాతీయ త్రిపీటక సంగాయన మండలి, తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో దక్షిణాదిలోనే తొలిసారిగా నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనంలో త్రిపీటక పఠనోత్సవం శుక్రవారం నిర్వహించారు. దేశ నలుమూలల నుంచి 27 మందితోపాటు శ్రీలంక, కంబోడియా, వియత్నాం, థాయిలాండ్ నుంచి 88 మంది బౌద్ధ భిక్షువులు పఠనోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద యం 8 గంటలకు బుద్ధవనంలోని ప్రవేశ ద్వారం వద్ద ఉన్న అశోక ధర్మచక్రం నుంచి స్తూప వనం వరకు డ ప్పు వాయిద్యాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో బుద్ధుడి విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. బౌద్ధ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు. బుద్ధవనం విశేషాలను వివరిస్తూ రూపశిల్పి చెన్నూరు అంజనేయరెడ్డి బౌద్ధ భిక్షువులకు స్వాగతం పలికారు. మహా స్తూపంలోని ధ్యానమందిరంలో బౌద్ధ భిక్షువులతో త్రిపీటక పఠనోత్సవాన్ని ఆనంద బంతే ఆధ్వర్యంలో ప్రారంభించారు. 20 ఏండ్ల గా పఠనోత్సవాన్ని ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ త్రిపీటక పఠన మండ లి వ్యవస్థాపకురాలు వాంగే డిక్సీ బుద్ధుడి ధర్మ చక్ర ప్రవర్తన విశేషాలను వివరించారు. బుద్ధుడి వచనాలను గానం చేస్తూ బౌద్ధ భిక్షువులు పుస్తక పఠనోత్సవం కొనసాగించా రు. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ హాజరై బౌద్ధ భిక్షువులను సన్మానించారు. కార్యక్రమంలో మహాబోధి బుద్ధ విహార అధ్యక్షుడు కశ్యప బంతే, బుద్ధవనం ఓఎస్డీ సుధాన్‌రెడ్డి, బౌద్ధభిక్షువులు బుద్ధపాల, సంఘపాల, ప్రసుబన్ ఖసియాంగు, ప్రపలాద అమూల్ పోల్మన్, ధర్మసిరి, హూయన్‌విన్‌దాన్, ఎనాయ్ భౌలాఫిమ్, ఉపాసక నెల్సన్ చమ్మఫి, బుద్ధవనం అధికారులు ఈమని శివనాగిరెడ్డి, శ్యాంసుందర్, రవిచంద్ర, శాసన పాల్గొన్నారు.

పాతిక రోజుల్లోనే పొట్టకొస్తున్న వరి

- 7 మండలాల్లో పంట దిగుబడిపై తీవ్రప్రభావం
- ఆందోళనలో అన్నదాతలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 : వాతావరణ మార్పులు పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఎండకాలం వానలు, వానకాలంలో ఎండలు, శీతాకాలం పరిస్థితుల్లో మార్పులు వంటివి ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగానే రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ఈ యాసంగిలో ముందస్తుగా పంటను సాగు మొదలుపెట్టడంతో 35 రోజులకే వరి పొట్ట దశకు చేరి అన్నదాతలను అతలాకుతలం చేస్తున్నది. రాత్రి వేళల్లో తీవ్రమైన చలి, పగటి పూట ఎండ ఎక్కువగా ఉండడం వల్ల ఆ వాతావరణానికి తట్టుకోలేక వరి కంకుల్లో ఎదుగుదల తగ్గిపోతున్నది. దీనికితోడు తెగుళ్లు సోకడంతో పంట దిగుబడిపై ప్రభావం చూపుతున్నది.

నాలుగు నెలల పంట నెలలోపే పొట్ట దశకు..

ఏటా యాసంగి సీజన్‌లో నవంబర్ చివరి వారం లేదా డిసెంబర్ మొదటి వారంలో రైతు లు నాట్లు వేసేవారు. కానీ ఈ ఏడాది సాగర్ జలాశయంలో పుష్కలంగా నీరు ఉండడంతో సా గు నీరు వస్తుందన్న ఆశతోపాటు ఆయకట్టులో తక్కువ కాలంలో పంట చేతికొచ్చే వరి విత్తనాలను సాగు చేశారు. కనీసం 90 నుంచి 100 రోజుల్లో చేతికి వచ్చే వంగడాలను వేసుకోవాలనుకున్న రైతులకు నెల రోజుల్లోపే పంట పొట్ట దశకు రావడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అప్పుడే పొట్ట దశకు చేరుకోవడం, తల్లికర్ర ఎదుగదల లేకపోవడం, వరి గింజ గట్టిగ లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపే అవకాశం ఉందని వాపోతున్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు కరువు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 12.73లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. అత్యధికంగా సన్నాలు వేశారు. వరి పైర్లు తెగుళ్ల బారిన పడి నష్టపోతుంటే వ్యవసాయాధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పంట సాగు సమయంలో విత్తనాల ఎంపికలో సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన వాళ్లు పట్టించుకోకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. పంట ఎదుగదల లేదని, గింజలో గట్టిదనం లేదని, తెగుళ్ల బారిన పడుతున్నదని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో విఫలమయ్యారని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా యూరియాను అధిక మోతాదులో చల్లడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని రైతులపై నెపం నెట్టి అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం సోకిన తెగుళ్ల విషయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి నష్ట నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నిచోట్ల కంపెనీలు, డీలర్లు అందించిన విత్తనాల ప్రభావం ఉన్నట్లు రైతులు వాపోతుండగా, ముందస్తుగా, మరికొన్ని చోట్ల ఆలస్యంగా సాగు చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. విత్తనం అందించిన కంపెనీల బాధ్యత అయితే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు.

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో 25 రోజులకే పొట్ట దశకు వచ్చిన వరి పైరు

7 మండలాల్లో వేలాది ఎకరాల్లో ప్రభావం...

ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేటలో తెగుళ్ల ప్రభావం తీవ్రంగా ఉంది. ప్రధానంగా సూర్యాపేట జిల్లాలో పెన్‌పహాడ్, నడిగూడెం, మునగాల, కోదాడ, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో, నల్లగొండ జిల్లాలోని మాడ్గులపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో నాటు వేసిన 20 రోజుల తరువాత తల్లి కర్ర ఈనడం ప్రారంభించింది. దాంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

నాటు వేసిన 25రోజుల్లోనే పొట్టకొచ్చింది

తొమ్మిదెకరాల్లో జైరామ్ చింట్లు, కావేరి చింట్లు రకాలను నారు పోసిన 25 రోజుల్లోపు నాటు పెట్టాను. పంట కాలం 120 రోజులు కాగా, నాటు వేసిన 25 రోజులకే పంట పొట్టకు వచ్చి ఈత పట